**C**

SL. No. : R

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 57 ]
Total No. of Questions : 57 ]

**CCE PF**
**REVISED**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

## Subject : SOCIAL SCIENCE

**(ತೆಲುಗು ಭಾಷಾಂತರ / Telugu Version)**

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh)**

ದಿನಾಂಕ : 29. 03. 2019 ] [ Date : 29. 03. 2019

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 57 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.

2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమెనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివేపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.

3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

4. కుడివేపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.

5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమెనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

TEAR HERE TO OPEN THE QUESTION PAPER

Tear here

I. ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : 10 × 1 = 10

1. 1909 లో ప్రత్యేక ఎన్నికల కేంద్ర వ్యవస్థ నిర్మాణానికి కారణం

   (A) ముస్లింలకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇచ్చుటకు

   (B) యూరోపియన్లలకు ప్రత్యేక నియోజక వర్గం నిర్మాణానికి

   (C) సిక్కులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇచ్చుటకు

   (D) క్రైస్తవులకు కొన్ని స్థానాలను కేటాయించుటకు

2. మొదటి ఆంగ్లో-మైసూరు యుద్ధం అంత మొందింది

   (A) మైసూరు ఒప్పందం (B) మద్రాస్ ఒప్పందం

   (C) మంగళూరు ఒప్పందం (D) శ్రీరంగపట్టణ ఒప్పందం

3. 'న్యూ ఇండియా' వార్తాపత్రికను ప్రారంభించినవారు

   (A) రాజా రామ్‌మోహన్ రాయ్ (B) మహాత్మ గాంధీజి

   (C) అనిబెసెంట్ (D) దయానంద సరస్వతి

4. విశ్వసంస్థ మానవ హక్కుల ప్రతిపాధనను అంగీకరించిన సంవత్సరం

   (A) 1945 (B) 1950

   (C) 1947 (D) 1948

5. విశ్వసంస్థ యొక్క భద్రతా సమితికి సంబంధించిన సరియైన వ్యాఖ్యానం

   (A) అది 15 శాశ్వత సభ్యులను కల్గివుంది

   (B) అది విశ్వసంస్థ యొక్క మంత్రిమండలిగా ఉంది

   (C) అది ప్యారిస్‌లో తన కేంద్రకార్యాలయంను పొందివుంది

   (D) ఇటీవల భారతదేశం శాశ్వత సభ్యత్వం పొందింది

6. 'కనబడని ఆకలి' అంటే

(A) పౌష్టికాహారం (B) పౌష్టికాహారలోపం

(C) ధనవంతులలో ఆకలి (D) సమతోలన ఆహారం

7. నల్లమట్టి శుష్క (పొడి) వ్యవసాయానికి అనుకూలంగా వుండుటకు కారణం

(A) ఎక్కువ వర్షం పడేప్రదేశాలలో ఉత్పత్తి అయింది

(B) తక్కువ తేమాంశం పట్టి ఉంచుకొను సామర్థ్యంను కల్గియుంటుంది

(C) దీర్ఘకాల తేమాంశంను పట్టి ఉంచుకొను సామర్థ్యంను కల్గియుంటుంది

(D) స్ఫటిక శిలల శిథిలీకరణం నుండి ఉత్పత్తి అయింది

8. దామోదర నదీలోయ యోజనంను నిర్మించుట వలన కల్గిన పరిణామం

(A) దామోదర నదీ బెంగాల్ కన్నీటి నదిగా మిగల లేదు

(B) భూకుదింపులు ఎక్కువైనవి

(C) బలిష్ట భూకంపాలు ఏర్పడినవి

(D) ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు మునిగిపోయావి

9. ప్రత్యక్ష పన్నుకు ఒక ఉదాహరణం

(A) మౌల్యవర్ధిత పన్ను

(B) కేంద్ర అబకారి పన్ను

(C) స్టాంపు పన్ను

(D) సేవా పన్ను

10. ఒక వ్యక్తి 15 లక్షలు విలువ చేయు కారుని కొంటాడు. ఆ కారులో కొన్ని సమస్యలు వున్నను ఆ కారు కంపెనివారు సరిగా స్పందించలేదు. అప్పుడు ఆ వ్యక్తి ఏ వేదిక / కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి ?

(A) జిల్లా వినియోగదారుల వేదిక

(B) రాష్ట్ర వినియోగదారుల కమిషన్

(C) జాతీయ వినియోగదారుల కమిషన్

(D) అంతార్జాతీయ వినియోగదారుల కమిషన్

II. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : $14 \times 1 = 14$

11. శుద్ధ ఉద్యమని ఎందుకు ప్రారంభించారు ?

12. భారతీయ సైనికులు రాయల్ ఎన్‌ఫీల్డ్ తుపాకుల ఉపయోగంను ఎందుకు వ్యతిరేకించారు ?

13. సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారిని 'భారతదేశ ఉక్కు మనిషి' అని ఎందుకు పిలుస్తారు ?

14. ప్రభుత్వము టిబెట్ నిరాశ్రయుల సమస్యను ఎట్లు పరిష్కారించింది ?

15. అమెరికాలో మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత వ్యవసాయం ఉత్పత్తి తగ్గింది. ఎందుకు ?

16. నిశ్శస్త్రీకరణ అనగానేమి ?

17. 'ది రిపబ్లిక్' పుస్తకాన్ని ఎవరు రచించారు ?

18. దేవదాసి పద్దతి ఒక అమానవీయ అభ్యాసం ఎందుకు ?

19. భారత దేశంలో ఏ రాష్ట్రం అతి ఎక్కువ అటవీ ప్రదేశం కల్గివుంది ?

20. భారత దేశంలో తూర్పుతీరం నదీ ముఖజ భూమిలో కనబడు అడవులేవి ?

21. అల్యూమినియంకి నిర్మాణ కంపనీల నుండి ఎక్కువ గిరాకివుంది. ఎందుకు ?

22. జనసాంద్రత అనగానేమి ?

23. 1993 లో రాజ్యాంగంలో 73 వ సవరణ చట్టంను ఎందుకు జారీచేశారు ?

24. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ఎప్పుడు ఆచరిస్తారు ?

III. కింది ప్రశ్నలకు *రెండు నుండి నాలుగు* వాక్యాలలో జవాబు రాయండి : $25 \times 2 = 50$

25. బక్సార్ యుద్ధం ఆంగ్లేయులకు అనేక సౌకర్యాలను పొందుటకు సహాయమెయింది. సమర్థించండి.

26. సైన్య సహకార పద్దతి భారతీయ సంస్థానాలను ఎట్లు నియంత్రించింది ?

27. ఆంగ్లేయుల సైన్యంలోగల భారతీయ సిపాయిల స్థితి దయనీయంగా వుండెను. సమర్థించండి.

28. ఇచ్చిన చిత్రానికి సంబంధించిన కింది ప్రశ్నలకు జవాబు రాయండి :



(a) చిత్రంలోవున్న వ్యక్తిని పేర్కొనండి.

(b) ఆ వ్యక్తి రచించిన పుస్తకంను పేర్కొనండి.

29. ఫ్యాసిస్ట్ వాదం లక్షణాలేవి ?

*లేదా*

రష్యా అధ్యక్షుడైన లెనిన్ సాధన లేవి ?

30. భారత దేశంను ప్రపంచ ప్రభావశాలి దేశాలలో ఒకటి అని పరిగణించారు. ఎందుకు ?

31. భారతదేశం మరియు చైనాల మధ్య సరిహద్దు వివాదం ఉన్నాకూడా వాటి మధ్య సంబంధమును ఎట్లు ఉత్తమ పడుచుకొన్నాయి.

32. గలాటాలు ఒక సమాజ ఘాతక కార్యాచరణం. ఎందుకు ?

33. దక్షిణ భారతదేశ భూపటములో గుర్తించిన నైసర్గిక విభాగంను పేర్కొని మరియు దానివి ఏవైన రెండు ఆర్థిక ప్రాముఖ్యతలను తెల్పండి.



34. భారతదేశ శీతోష్ణ స్థితి ప్రదేశం నుండి ప్రదేశానికి మారుతుంది. ఎందుకు ?

35. వ్యవసాయం ద్వితీయ మరియు తృతీయ రంగాల అభివృద్ధికి ఎట్లు సహాయపడుతుంది ?

36. ఇటీవల రోజులలో విద్యుచ్ఛక్తి కొరత భారతదేశ ఒక ప్రముఖ సమస్య అయింది. ఎందుకు ?

37. రోడ్డు రవాణా రైలు రవాణా కంటే ఉత్తమమైయింది. సమర్థించండి.

38. ఆర్థికాభివృద్ధిని కొలవడానికి మానవ అభివృద్ధి సూచ్యాంకం నిర్మాణాం అవసరమైయింది. వివరించండి.

39. ప్రపంచీకరణం మానవుని ఆహార పద్ధతి మరియు ఆరోగ్యంపై పరిణామాం ఏర్పడుతుంది. ఎట్లు ?

40. ప్లాసి యుద్ధ పరిణామాలేవి ?

41. 1857 వ తిరుగుబాటుకి కారణమైన రాజకీయ అంశాలను తెల్పండి.

42. మూడవ ఆంగ్లో-మైసూరు యుద్ధం ఫలితాలేవి ?

43. భారతదేశ విదేశాంగనీతి ప్రముఖ గురి / ఉద్దేశలేవి ?

44. శ్రమ విభజన ప్రాముఖ్యతను వివరించండి.

45. భారతదేశ శీతోష్ణస్థితి ఋతువులను పేర్కొనండి.

46. భారతదేశంలో నీటిపారుదల అవసరమైయింది. ఎందుకు ?

47. చెక్కెర పరిశ్రమల స్థానికీకరణ పై ప్రభావము చూపు అంశాలేవి ?

48. వివిధ పన్నులేతర ఆదాయంను తెల్పండి.

49. వివిధ బ్యాంకు ఖాతాలేవి ?

IV. ఈ కింది ప్రశ్నలకు ఆరు లేదా ఎనిమిది వాక్యాలతో జవాబు రాయండి : $6 \times 3 = 18$

50. భారతదేశ చరిత్రలో 18వ శతాబ్దంను 'రాజకీయ సమస్యల శతాబ్దం' అని సమర్థించండి.

లేదా

ఆంగ్లేయుల విద్య వ్యవస్థ అభివృద్ధిశీల ఆలోచనలలో క్రొత్తతరాలను సృష్టించాయి. సమర్థించండి.

51. భారతదేశంలో నిరుద్యోగం ఒక పెద్ద సమస్యగా పెరిగింది. ఎందుకు ?

లేదా

విశ్వసంస్థ యొక్క ధ్యేయోద్దేశాలను వివరించండి.

52. భారతదేశంలో అస్పృశ్యతను తొలగించడానికి అమలుపరిచిన చట్టపరమైన చర్యలను వివరించండి.

లేదా

సంఘటిత శ్రమరంగం లక్షణాలను వివరించండి.

53. ఒక దేశ ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు ఎట్లు సహాయ పడుతున్నవి. వివరించండి.

*లేదా*

ప్రకృతి మరియు మానవ శక్తులు రెండు భూకుదింపుకి ఎట్లు కారణమగుతాయి అని వివరించండి.

54. భారతీయ రిజర్వ్ బ్యాంకు కార్యాలేవి ?

*లేదా*

సర్వజన ఖర్చుల గురి / ఉద్దేశాలేవి ?

55. పారిశ్రామిక వేత్తల కార్యాలను పట్టిచేయండి.

*లేదా*

బ్యాంకు ఖాతా తెరవడం వలన కలిగే ప్రయోజనాలను పట్టి చేయండి.

V. **ఈ కింది ప్రశ్నకు ఎనిమిది నుండి పది వాక్యాలలో జవాబు రాయండి :** 4

56. జాతీయ స్వాతంత్ర్య సంగ్రామంలో రైతు సంస్థల ప్రతిఘటనలు ముఖ్యమైనవి అని వివరించండి.

VI. 57. **భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి :** 1 + 3 = 4

a) ఇందిరా కోల్

b) కావేరి నది

c) డిల్లీ

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య **57** కు బదులుగా)*

వివిధోద్దేశ నదీలోయల పథకాల ప్రముఖ ఉద్దేశాలేవి ? 4